# శ్రీ అగరాల ఈశ్వర రెడ్డి

శ్రీ అగరాల ఈశ్వర రెడ్డి ఆరవ శాసన సభ (1978-1983) డెప్యూటీ స్పీకర్‌గా 1981, మార్చి 27న ఏకగ్రీవంగా ఎన్నికై 1982, సెప్టెంబర్ 6 వరకు ఆ పదవిని నిర్వహించారు.

## శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి డెప్యూటీ స్పీకరుగా ఎన్నికైన సందర్భంగా చేసిన ప్రసంగం

సభాధ్యక్షులు, ముఖ్యమంత్రిగారు, సభానాయకులు, ఇతర నాయకులు, ప్రతిపక్షనాయకులు, మిత్రులారా, ఈ రోజు మీరందరూ కలిసి నన్ను డెప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు, తరువాత మీరందరూ నాకు ఈ శుభాకాంక్షలు తెలిపిన సందర్భంలో మీ అందరికి నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. మన సభా నాయకులు చెప్పినట్లు - ఏదో ఎన్. ఎమ్. ఆర్. అపాయింట్‌మెంట్‌గా ఇప్పటివరకు సభా నిర్వహణ చేయడం జరిగిందని వారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కడు ప్రశంసనీయులు. ఇతడు ఎట్లా మెలుగుతాడు అసెంబ్లీలో ఆ సీటు మీద కూర్చున్నప్పుడు, అని చూసి, ఆ హుందాతనం, అర్హత ఇతనికి ఉందని వారు భావించిన తరువాత ప్రతి కార్నర్ నుంచి ప్రశంస వచ్చిన తరువాత వారు నిర్ణయం తీసుకున్నారేమో అని నేను అభిప్రాయపడుతున్నాను. ఆయన దానిని బట్టి ఒక శ్రామికవర్గమునకు చెందిన నాయకుడు - సరైన నిర్ణయం తీసుకున్నాడో లేక ఇక రాబోయే కాలంలో నా పరిస్థితి ఎట్లా ఉంటుందో అప్పుడు నేను ఏదో కొంత హేస్టీ నిర్ణయం తీసుకున్నానని అనుకుంటారో నాకు తెలియదు. పలువురు పెద్దలు ప్రశంసలు చెప్పారు. నేను పెద్ద ఏడ్వకేటును అన్నారు. నేను రికార్డు మీద పెద్ద ఏడ్వకేటును. పెద్దగా ప్రాక్టీసు చేసింది లేదు. ఒక సీనియర్ దగ్గర ఉన్నాను. పొలిటికల్ సైన్సు చదువు కొన్నాను. సభా సాంప్రదాయాలు, కన్వెన్షన్సు, కొంత తెలిసిన వాణ్ణి. ప్యానల్ ఆఫ్ చైర్మన్‌లో కూడా కొంత కాలం ఉండడం జరిగింది. Experience is a better school. ఆరిస్టాటిల్ తత్వశాస్త్రాలు చదివాను. అనుభవంవల్ల సభను సక్రమంగా నడిపించే శక్తి నాకు ఉందని నమ్మకం ఉంది. నేను రేబాల దశరథరామిరెడ్డి గారిని కలుసుకోవడం జరిగింది. వారు ఏమి నువ్వు రూలింగ్స్ ఇచ్చేస్తున్నావు అన్నారు. బాగా ప్రాక్టీసు చేసే లాయర్, ఆ రూలింగ్స్ చూసి వారి అభిప్రాయం చెప్పమని, ఏమన్నా తప్పులుంటే చెప్పమని నేను కోరినప్పుడు- వారు బాగానే ఉన్నాయి, కొంత మేర పార్లమెంటరీ ప్రాక్టీసు, సంప్రదాయాలు బాగా చదువు, మంచి రూలింగ్స్ ఇచ్చే ప్రయత్నం చేయి అని సలహా ఇవ్వడం జరిగింది. ఇంత పరిస్థితి

నాకు అప్పు చెప్పిన దానికి, ముఖ్యమంత్రిగారు నాకు ఇంకా బాధ్యతలు పెట్టినందుకు - సభను నిష్పక్షపాతంగా నిస్వార్థంగా నడుపుతానని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాలకు ఒక హామీ చెపుతున్నాను. మీకు ఇవ్వవలసిన టైములో మీకు ఏదైనా తక్కువ చేసే అభిప్రాయం ఉండదని మనవి చేస్తున్నాను. నాకు ఇటువైపు చూసినప్పుడు భయం వేస్తుంది. శ్రీ వడ్డే రంగారావు నాకు టైము ఇవ్వలేదని వాకౌటు చేస్తున్నానని అన్నారు. తమ దగ్గరకు వచ్చి మాట్లాడాలంటే ఈ వైపు ఉండే సభ్యులు అభ్యంతరం చెప్పారు. మీరు కూర్చోండి అంటే ఆయన లేచి పోయాడు. ఇటువంటివి పెద్దగా పట్టించుకోకూడదు. సత్సాంప్రదాయాలతో, కన్వెన్షన్సుతో సభను నడిపిస్తానని మనవి చేస్తున్నాను. ఈ సభకు అంతరాయం లేకుండా చేస్తానని నమ్మకం ఉంది, పలువురు ప్రశంసలు అందజేశారు. వారి ప్రశంసలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీ సహకారం ఉంటే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని సక్రమంగా నిర్వహిస్తాను. పలువురు సభ్యులు వెలిబుచ్చిన దానికి నాకు అర్హత ఉందో లేదో గానీ ఆ పాయింట్ రీచ్ అయ్యేందుకు కృషిచేస్తాను. In my own ability, I will try my best to keep it going and get this Assembly to the red letter day అందరికి నా ధన్యవాదాలు మరోసారి తెలుపుతూ ఈ శుభ సమయంలో నాకు మర్యాద చేసిన మీ సెంటిమెంట్సుతో ఏకీభవిస్తూ సెలవు తీసుకొంటున్నాను.